17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 17 డిసెంబర్ 2023 | పేజీలు : 8


## 42 కేజీల గంజాయి పట్టివేత



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా గాంజాయి రవాణ చేస్తున్న ముగ్గురుని జిల్లా టాస్క్ ఫోర్సు, ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధి చర్లపల్లి రైల్వే స్టేషన్ బయట తనిఖీలు చేపట్టారు. మిగతా 2లో

### కేంద్ర ప్రభుత్వ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ నుండి లాంఛనంగా ప్రారంభం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరీ జేసీ ప్రతిమా సింగ్




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16) : కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ గ్రామం నుండి శ్రీకారం చుట్టారు. మిగతా 2లో

### పార్లమెంట్ ఎన్నికలకు

## ఓటరు జాబితా సిద్ధం చేయాలి

- జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సూచన
- స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై తహశీల్దార్లు, ఏఎల్ఎమ్‌టీఎస్‌లతో సమీక్ష



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16) : రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులకు సూచించారు. మిగతా 2లో



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 16): దుండిగల్‌లోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్ ఆఫీసర్స్ కోర్స్ కోసం అనురాగ్ యూనివర్సిటీ ఎన్‌సీసీ యూనిట్-15 24 మంది ఎన్‌సిసి క్యాడెట్లు సిజిపిని సందర్శించి పరేడ్‌లో పాల్గొన్నారు. వీరితో పాటుగా యూనివర్సిటీ ఎన్‌సిసి అధికారి డాక్టర్ చెన్నకేశ మల్లేష ఉన్నారు.

### అభివృద్ధి పనులను...

## వేగవంతం చే యాలి

- రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి
- వివిధ అంశాలపై స్థాయి సంఘాల సమావేశాలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16) : జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసే విషయంలో పనులను వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితా రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శవవారం నాడు చైర్ పర్సన్ అనితా రెడ్డి అధ్యక్షతన గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, పనులు మరియు ఆర్థిక ప్రణాళిక స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. మిగతా 2లో

## దేవాలయ భూములను 'నవాబుల' చెర నుండి కాపాడండి

-రైతుల పొలాలలో వేస్తున్న కంచెను వెంటనే తొలగించండి -చన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రైతులు



పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః హైదరాబాద్ నవాబులు దేవాలయ భూములు,రైతుల భూములను పొనాధులను సైతం వదలకుండా కంచవేసి కబ్జా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 151 లో సుమారు 0.20 గుంటల భూమిని,పంట పొలాలకు వెళ్లే దారిలో హైదరాబాద్ నవాబులు బర్కత్ అలంఖాన్ తండ్రి హైమద్ అలాంఖాన్ అక్రమంగా కంచె వేస్తున్నారని మండిపడ్డారు ఎంపీటీసీ సురేందర్ ఆధ్వర్యంలో రైతులు పోలీస్ స్టేషన్లో మా భూములలో వేస్తున్న కంచె ను తొలగించి దేవుని భూమిని కాపాడాలని ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఎంపిటిసి సురేందర్ మాట్లాడుతూ... పేద రైతుల,దేవాలయ భూములను కబ్జాకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ పూర్వకాలంలో పశువులకు గాలికొంటూ వ్యాధి సోకితే ఇక్కడ పూజలు చేసి జాతర నిర్వహించేవారు అని అన్నారు కబ్జాదారుల శర నుండి దేవాలయ భూములను కాపాడాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఆలయ భూములను పేదల భూములను కబ్జాదారుల నుండి కాపాడి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేణుగోపాల్, మాజీ సర్పంచ్ దయాకర్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, రాఘవేందర్ కృష్ణ, నర్సింలు, భీమయ్య, నరేష్ కుమార్, రాములు, రవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికలకు

# ఓటరు జాబితా సిద్ధం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** శనివారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై ఆమె వివిధ మండలాల తహశీల్దార్లు, ఏఎల్ఎమ్‌టీఎస్‌లతో సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రధినమైనది ఓటరు జాబితా అని, అందుకు ఓటర్ల జాబితా పటిష్టంగా రూపొందించాల సూచించారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి అర్హత గల ఓటర్లకు ఓటు హక్కు కల్పిస్తూ పక్కా నివేదికను రూపొందించాలని సూచించారు. ఫారం-6, 7, 8లను బీఎల్ఓల ద్వారా ఓటర్లకు అందిస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికకు కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఓటర్ల సంఖ్య ఆధారంగా అదనంగా ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ స్టేషన్లను ముందుగా గుర్తించాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు తొలగింపులు వంటివి చేపట్టాలని సూచించారు. స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 ప్రకారం డిసెంబర్ 20 నుండి జనవరి 5 వరకు పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సవరించే ప్రక్రియ చేపట్టాలన్నారు. చనిపోయిన వారి పేర్లను మరణ ధృవీకరణనల అధారంతో జాబితా నుండి తొలగించాలని అన్నారు. బదిలి అయిన వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఫోటోల మార్పు తదితర అంశాలను ఈ నెల 20వ తేదీ నుండి జనవరి 5 2024 వరకు నిర్వహిచడం జరుగుతుందని అన్నారు. జనవరి 6 నుండి 22 వరకు డ్రాఫ్ట్ రోల్‌పై అభ్యంతరాలు, వాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య ఎన్నికల అధికారులు సూచించిన శని, ఆదివారాలలో స్పెషల్ క్యాంపేయిన్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 2న అభ్యంతరాలను డిస్పోస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 6న ఆరోగ్యవంతమైన తుది ప్రచురణ కోసం కమీషన్ అనుమతికి పంపించి వారి అనుమతి మేరకు ఫిబ్రవరి 8న తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందని పేర్కోన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 42 కేజీల గంజాయి పట్టివేత

**మొదటిపేజీ తరువాయి...** అనుమానస్పాదంగా ముగ్గురు 5 బ్యాగులతో రైల్వేస్టేషన్ నుంచి బయటకు వచ్చారు. వారిని అపి బ్యాగులు తనిఖీ చేయగా అందులో 21 ప్యాకెట్లలో 42 కేజీలు గంజాయి స్వాదీనం చేసుకుని విచారించగా విశాఖపట్నం నుంచి హైద్రాబాద్‌కు అక్రమంగా గంజాయిని రవాణ చేస్తున్నట్లు తెలిపారు. బీహర్‌లోని ముజాల్టర్‌పూర్‌కు చెందిన అమిత్రకుమారి(23), డిల్లీలోని జేజే కాలనికి చెందిన మంజుశర్మ(32), మహారాష్ట్రంలోని కోల్లాపూర్‌కు చెందిన రవీంద్ర బిప్రచంద్ పాత్రో(52)లుగా గుర్తించారు. విశాఖపట్నం నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి హైద్రాబాద్ పరిసరాలలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్సు సీఐ భరత్‌భూషన్, ఎస్ఐలు పురుషోత్తం రెడ్డి, శ్రావణి, ధన్‌రాజ్‌లు తనిఖీలలో పాల్గొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

### అభివృద్ధి పనులను...

# వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ ద్వారా డ్వాక్రా సంఘాలకు 2023-24 సంవత్సరం నకుగాను రూ.1.25 కోట్ల రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పన్నుల రూపేన రూ.19.99 కోట్లు గ్రామ పంచాయతీల నుండి వసూలయ్యాయని, వాటన్నింటినీ గ్రామీణాభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులతో జరిగిన సమావేశంలో పలు గ్రామాలకు బస్సులు సమయానికి రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారం ఉందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రూట్లల్లో సరైన సమయానికి బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ నీటి లెవెల్ 3.5 మీటర్లు పడిపోవడం జరిగిందని భూగర్భ శాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న అనితారెడ్డి... ఈ సమస్యను అధిగమించేందుకు విరివిగా ఇంకుడు గుంతలను నిర్మించి గ్రౌండ్ వాటర్ లెవల్‌ను పెరిగే విధంగా ప్రజలలో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. చాలా రోజుల క్రితం మంజూరైన చిల్కూర్ - మొయినాబాద్ లింకురోడ్డును త్వరగా పూర్తి చేయాలని పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అదే విధంగా మొయినాబాద్ మండలంలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చిన జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన చైర్ పర్సన్ మండలంలో మీటింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని ప్రత్యేకంగా విద్యుత్ శాఖ సూపరింటిండెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటీసీ దశరత్ నాయక్, రాగమ్మ, జంగమ్మ, శ్రీలత, శ్రీకాంత్ కో-ఆప్షన్ సభ్యులు ముజీబ్ ఉర్ రెహమాన్, సీఈఓ దిలీప్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** చిన్న గోల్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జెండా ఊపి సంకల్ప యాత్ర వాహనమును లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జిల్లాలోని మొత్తం 558 గ్రామ పంచాయతీల పరిధిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు వీలుగా జిల్లాకు 4 ప్రచార రథాలు కేటాయించారని, అట్టి వాహనాలలో ప్రైమ్ మినిస్టర్ మెసేజ్ ఆడియో వీడియోతో ఉంటుందన్నారు. ఈ రోజు ఒక వాహనమును ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం చిన్న గోల్కొండ గ్రామం నుండి శ్రీకారం చుట్టిన సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... అర్హత కలిగిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కింద సహాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ఎలాంటి లిమిట్ లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి, భారతీయ పౌరసత్వం కలిగిన ప్రతి పౌరుడికీ కేంద్ర పథకాలు అందాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈనెల 16 నుండి వచ్చే నెల( జనవరి) 25 వరకు కొనసాగుతుంది. ఈ దిశగా జిల్లాలో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేస్తూ, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉజ్వల భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్, ముద్రా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల కింద అర్హత కలిగిన వారు సంకల్ప యాత్ర సందర్భంగా దరఖాస్తులు చేసుకోవచ్చని, తరువాత కూడా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. కాగా, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం కింద ప్రతి పంచాయతీకి ప్రత్యేక వాహనంతో కూడిన బృందాలను పంపి 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ భారతి హోలికేరి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు, భూసార పరీక్షా ఫలితాల నిర్ధారణ కార్డులను వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్భంగా పంపిణీ చేశారు. పొదుపు సంఘాల సభ్యులకు చెక్కులను మంత్రి అందజేశారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధి పొందిన పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల గురించి అధికారులు అవగాహన కల్పించారు. మంత్రి డ్రోన్స్ ప్రారంభించారు. అందరితో ప్రతిజ్ఞ చేయించిన మంత్రి. ముఖ్యంగా నానో ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వ్యవసాయ అధికారులు నొక్కి చెప్పారు. అంతకుముందు వికసిత్ భారత్ సంకల్పయాత్రను వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మాణిక్యరాజ్, ఐఏఎస్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు రత్నం, ఇతర ప్రజాప్రతినిధులు, ఎస్‌బీఐ సీజీఎం రాజేష్ కుమార్, జనరల్ మేనేజర్ మిత్రా, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలుకు అండగా ఉంటా : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 16 : ఎన్నికలలో గెలుపోటములు సహజమని ఎంతమంది పోటీ చేసిన గెలిచేది ఒక్కరేనని ఉద్యమ పోరాట చరిత్ర గలిగిన బిఆర్ఎస్ పార్టీ... కార్యకర్తలు, నాయకులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. శనివారం ఆమనగల్లు లో విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారం ఇవ్వలేదని ప్రజల పక్షాన పోరాటం చేయమని ఉద్యమ పార్టీగా ప్రతిపక్ష హోదా కల్పించారన్నారు. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోలుకున్నాక ప్రజా గొంతుకై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పోరాడుతామన్నారు. కల్వకుర్తి ప్రజల పక్షాన పోరాటం సాగిస్తానని ఆయన తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం లో జరిగిన హోరాహోరీ పోరులో ప్రజలు ఇచ్చిన తీర్పుకు తాము కట్టుబడి ఉంటామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు , సయ్యద్ ఖలీల్, చంద్రశేఖర్ రెడ్డి., గుత్తి బాలస్వామి, సైదులు గౌడ.జంతుక కిరణ్, చలిచీమల సతీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## రీజినల్ రాష్ట్రస్థాయి ఎల్ హనూక్ ఎంపిక - ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య వెల్లడి



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 16) మండల పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు శంషాబాద్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎల్.హనుక్ . సరూర్నగర్ లో నిర్వహించిన రీజినల్ స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రదర్శనలో పాల్గొని చైర్మన్ గా వ్యవహరించారు. రీజినల్ స్థాయిలో ప్రథమ బహుమతులు సాధించడమే గాక భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీకి ఎల్. హనూక్ ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠ శాలలో ప్రతి విద్యార్థిని చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ శాతం పెంచాలి

- తాండూర్ నియోజకవర్గ బిసి అధ్యక్షులు మండల అధ్యక్షులు కమిటీ ఏర్పాటు
- బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్

బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః బషీరాబాద్‌రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తాండూరు పట్టణంలో నిర్వహించిన బీసీ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొస్తే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 23 శాతం నుంచి 42 శాతం పెంచుతామని బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాబట్టి మీరు చేసిన వాగ్దానాన్ని గుర్తించుకొని బీసీలకు రిజర్వేషన్ శాతం పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కోరడం జరిగింది. తాండూర్‌లో ఏర్పాటు చేసిన బిసి సంఘం సమావేశంలో వికారాబాద్ జిల్లా యువజన సంఘం రాష్ట్ర



కార్యనిర్వాక అధ్యక్షునిగా తోపాజి బాలరాజ్ గారిని మరియు తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా జిన్గుర్తి జగన్ ముదిరాజ్ మరియు తాండూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా సురేష్ ముదిరాజ్ గారిని మరియు బషీరాబాద్ మండల అధ్యక్షునిగా ఈ.నరేందర్ గౌడ్ గారిని మరియు యాలాల మండల అధ్యక్షునిగా మోహనా చారి మరియు తాండూరు మండల అధ్యక్షునిగా ప్రసాద్ గా పెద్దముల్ మండల అధ్యక్షునిగా లక్ష్మణ్ ఎన్నుకోవడం జరిగింది.

# నేలలో సేంద్రియ పదార్థం పెరిగితేనే ఆరోగ్యకరమైన దిగుబడులు

- డా: రామచంద్రం - రిటైర్డ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్, 16): ఇంతకు ముందు మన నేలల్లో సేంద్రియ పదార్థం మూడు తరాల వరకు ఉండేది. కాలం గడిచేకొద్దీ వ్యవసాయంలో వచ్చిన వివిధ రకాల మార్పుల వల్ల, వ్యవసాయంలో రసాయనాలను వాడటానికి అలవాటు పడిన తరువాత మన నేలల్లో సేంద్రియ పదార్థం తగ్గుతూ వస్తోందని రిటైర్డ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ డా: రామచంద్రం అన్నారు. అలాగే, అనేక రకాలైన సూక్ష్మజీవుల జీవనానికి సేంద్రియ పదార్థమే మూలాధారం అన్నారు. అంతటి ప్రాముఖ్యత గల సేంద్రియ పదార్థం తగ్గడం వలన సూక్ష్మజీవుల సంఖ్య కూడా తగ్గుతూ వస్తూ భూమి నిస్సత్తువుగా తయారవుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానమే ప్రస్తుతం వ్యవసాయంలో పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గడం లాంటి సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మన నేలలు పంటల దిగుబడులను ఇచ్చే పరిస్థితిని కోల్పోతాయని హెచ్చరించారు. అందువల్ల ప్రతి రైతు నేలలో సేంద్రియ పదార్థం పెరగడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అటువంటి వ్యవసాయ వ్యర్థాలను భూమిలో కలియదున్నడం, సేంద్రియ ఎరువులను ఎక్కువ మొత్తంలో అందించడం, పచ్చిరొట్ట పైర్లను సాగు చేయడం లాంటి పలు రకాల చర్యలు చేపట్టడం ద్వారా భూమిలో సేంద్రియ పదార్థం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాబార్డు సహకారంతో రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మండలం, అంతాయిపల్లి గ్రామం ప్రాకృతిక రైతు కటకం విజయ్ గారి వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ సాగు, మిశ్రమాలు, కషాయాల



తయారీ, పంట ఉత్పత్తులకు విలువ జోడింపుపై జరిగిన అవగాహన సదస్సులో డా: రామచెంద్రం ప్రసంగించారు. ఈ సమావేశంలో సేంద్రియ రైతు కటకం విజయ్‌తో పాటు రైతునేస్తం ఫౌండేషన్ మేనేజరు ప్రసాదులు మాట్లాడుతూ... సేంద్రియ సాగులో ఉపయోగించే వివిధ రకాల కషాయాలు, ద్రావణాల తయారీ విధానాన్ని వాటి ఉపయోగాలను వివరించారు. పండించిన సేంద్రియ ఉత్పత్తులను మంచి ధరకు అమ్ముకునే విధానాలను వివరించారు. పంట ఉత్ప త్తులను విలువ జోడింపునకు సంబంధించిన సమాచారాన్ని రైతులతో పంచుకు న్నారు. కటకం విజయ్ వ్యవసాయ క్షేత్రాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. అవగా హణ కార్యక్రమానికిన్హాజరైన రైతులకు ఉత్తమ రైతు అవార్డ్ గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వరరావు సర్టిఫికెట్స్ అందజేశారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీఎస్ ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ముదిరాజ్ కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః మండల కేంద్రంలోని అయ్యప్ప కొండపై నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతున్నట్లు అయినా తెలిపారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18/12/2023 సోమవారం మండల కేంద్రానికితెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో పాటుపరిగి శాసనసభ్యులు డాక్టర్ రాంమోహన్ రెడ్డి,తాండూర్ శాసన సభ్యులుబుయ్యని మనో రెడ్డిలు అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనేందుకు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉదయం 11:00శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి దర్శనంచేసుకుంటారని,అనంతరం 12:3నీ నిమిషాలకు అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొంటారని ఆయన తెలిపారు. స్థానిక జిల్లా నాయకులు మండల నాయకులు మండల ఎంపీపీ, సర్పంచులు,ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాల ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా నాయకుల కుమ్మరిస్వామి,మాజీ ఎంపీపీ ఆంజనేయ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగులయ్య, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్యసాయన్న, రమేష్, వెంకటేష్ జలీల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రభువే..శరణమయ్యప్ప

- తాండూరు అయ్యప్ప గుడిలో అన్నదాన కార్యక్రమం
- పిఎసిఎస్‌సి డైరెక్టర్ కొత్లాపూర్ వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి.. సన్మార్గంలో నడిచేలా చేస్తుంది. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా భావిస్తుంటారు. దీక్షలో ఉన్నవారు రోజుకోసారి మధ్యాహ్నం మాత్రమే భిక్ష(భోజనం) చేస్తారు. అందుకే మాలధారులకు భిక్ష పెట్టడానికి చాలా మంది తహతహలాడుతుంటారు. స్వాములను ఇంటికి పిలిచి భిక్ష పెడితే సాక్షాత్తూ అయ్యప్ప స్వామి ఇంటికి వచ్చి తిన్నట్లుగా భావిస్తారు. అయితే అయ్యప్ప మాలధారులు 41 రోజుల పాటు సుచిగా, పవిత్రంగా తయారు చేసే భిక్ష తినాలి. ఇంట్లో ప్రతిరోజూ తయారు చేసుకోవడం కాస్త కష్టమైన పని. ఒక్కోసారి కుదరకపోవచ్చు. అందుకే అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులు ఆలయాలు, పడిపూజలు జరిగే దగ్గరకు వెళ్తుంటారు. శనివారం తాండూర్ పట్టణంలోని అయ్యప్ప మందిరంలో శివ స్వాములకు కొత్తలాపూర్ గ్రామానికి చెందిన పిఎసిఎస్సి డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు, ప్రదీప్ రెడ్డి, డాక్టర్ జైదీప్ రెడ్డి, అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారుమంచిర్యాల జిల్లాలో దాదాపు 12 అయ్యప్ప దేవాలయాల్లో అన్నదానం జరుగుతుంది. సంక్రాంతి జ్యోతి దర్శనం వరకు ఈ అన్నదాన సేవలు కొనసాగుతూ ఉంటాయి.

## కాంగ్రెస్ మైనారిటీ నాయకులకు సన్మానం



కాంగ్రెస్ నాయకులను సన్మానించిన పార్టీ కార్యకర్తలు, నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 16): కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎం.గౌసన్, నయీంనుపార్టీ కార్యకర్తలు, నాయకులు సయ్యద్ నిసార్, సయ్యద్ ముఖ్తార్, ఎండీ.అఫ్జల్, జాహేద్‌హుసేన్ తదితరులు సన్మానించారు. శనివారం ఎస్ఎం.గౌసన్ నివాసంలో వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు

- సీనియర్ ఏఈ నర్సింలు గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః మ్యాజిక్ బస్సుఇండియా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టాటా వారి ఆర్థిక సాయంతో శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థినీల తల్లిదండ్రులతో ఆట పోటీలు నిర్వహించడం జరిగిందని మ్యాజిక్ బస్సు బృందం సీనియర్ ఏఈ నర్సింలు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించే విధంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించే విధంగా, విద్యార్థినీలు చిన్న వయసులో వివాహాలకు దూరంగా ఉండే విధంగా, ప్రతిరోజు బడికి వచ్చి వారి యొక్క విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. నేటి విద్యార్థినీలు మొబైల్ నిరుపయోగకరంగా వాడే విధంగా దానికి బానిసగా మారకుండా విద్యార్థినిలను బాధ్యతగా చదువులు సాగించాలని తెలియజేయడం జరిగింది. నేటి బాలలే నేటి భావిభారత పౌరులు కబ్బటి ప్రతి ఒక్కరూ తల్లిదండ్రు లు చెప్పిన మార్గంలో ఉపాధ్యాయుల చెప్పిన మార్గంలో నడుచుకుంటూ ఉన్నత స్థాయిలను చేరుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, ఎల్ఎస్ సి వెంకటయ్య, జడ్పీహెచ్ఎస్ ప్రదానో పాద్యాయురాలు మంజుల, ఉపాధ్యాయ బృందం, ఏబీ శోభారాణి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



**ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 16):**
రాచకొండ నూతన సీపీ సుధీర్‌బా బును మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి శనివారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పీ చైర్మన్‌తో పాటుగా ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి సీపీని కలిశారు.

## ఇర్విన్‌కు జాతీయస్థాయిలో గుర్తింపుతెచ్చిన హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి

-చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసి విద్యాభివృద్ధికి కృషిచేసిన ఆయన రాష్ట్రస్థాయి ఉత్తమ హెచ్.ఎం.గా పురస్కారం అందుకోవడం ఇర్విన్‌కే గర్వకారణం -జి.హెచ్.ఎం వీడ్కోలు కార్యక్రమంలో ఇర్విన్ సర్పంచ్ పుష్పలత జంగయ్యయాదవ్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): వృత్తిధర్మాన్ని అంకితభావం, చిత్తశుద్ధితో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారని ఇర్విన్ గ్రామ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ అన్నారు. తమ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు ప్రత్యేక శ్రద్ధచూపి ఇర్విన్‌కు రాష్ట్రస్థాయితో పాటు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన విజయభాస్కర్‌రెడ్డి ఇక్కడి నుండి బదిలీపై వెళ్ళడం బాధకరమని సర్పంచ్ పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవలే బదిలీపై హయత్‌నగర్ మండలం మజీద్‌పూర్ పాఠశాలకు బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు వి. విజయభాస్కర్‌రెడ్డికి శనివారం పాఠశాల ఆవరణలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి గారమ సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్, వార్డుసభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్‌రెడ్డిని వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్ర, సాంకేతికతను పెంపొందించేలా కృషిచేసిన విజయభాస్కర్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా పురస్కారం అందుకోవడం తమకందరికి గర్వకారణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమైనప్పటికి విజయభాస్కర్‌రెడ్డి ఇక్కడినుండి బదిలీపై వెళ్తుండడం బాధకరమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు ఈసం తుప్పలయ్యగౌడ్, లక్ష్మిదేవిరాకేష్, ఎస్ఎమ్‌సి చైర్మన్ గుండె వెంకటేష్‌గౌడ్, నిర్మాణ్ ఆర్గనైజేషన్ నరేష్, నాయకులు ఇరివెంటి భూపేష్‌చారి, ఝార్జీరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుధారాణి, నాగమణి,నందన, అర్చన, శ్రీలక్ష్మి,సుజాత, పులికంటి మొగులయ్య, ముత్యపురెడ్డి, రమణాచార్యులు, వెంకటయ్య, బిక్షపతి, కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జగన్, రవీంద్రరావు, విఘ్నేశ్వర్, నాగేష్, మల్లేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 16); ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి 42 వసంతాలు పూర్తి కావడం ప్రతి ఏడాది డిసెంబర్ మూడో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని ఎం వీ ఎస్ ఆర్ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి ప్రొఫెసర్ కె.వి.ఆర్ కే సుబ్రహ్మణ్యం అన్నారు. పూర్వ విద్యార్థి సమ్మేళనంలో ఆయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కనకదుర్గ కార్యక్రమాన్ని ప్రారంభించి ... ఆమె ప్రసంగిస్తూ గత 42 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ఎం వి ఎస్ ఆర్ పూర్వ విద్యార్థులు వివిధ కంపెనీలలో వివిధ హోదాలలో పని చేస్తున్నారని అన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో సేవ చేస్తున్నారని ఆమె తెలిపారు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ టి ఎస్ మూర్తి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ఉన్నత శిఖరాల్లో ఉండడమే కాక కళాశాల అభివృద్ధి కి కూడా కృషి చేస్తున్నారని అన్నారు. మెకానికల్ మొదటి బ్యాచ్ 1985 విద్యార్థి మురళీ కిషోర్ సరదాగా ఉల్లాసంగా మాట్లాడుతూ అందరిని ఉత్సాహపరిచారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ 1989 పూర్వ విద్యార్థి డాక్టర్ సురేష్ లో కండే మరియు 1980 -90లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ఇటీవల ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులు తమ టీచర్లతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గతంలో ఎం వి ఎస్ ఆర్ సైదాబాద్ లో ఉండడం వలన విద్యార్థులు అక్కడికి వెళ్లి తమ జ్ఞాపకాలను తాము చేసిన అల్లరి టీచర్లతో తమకున్న అనుభందాన్ని గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్లేస్మెంట్ అండ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన హెచ్వోడీలు



ప్రొఫెసర్ సూర్యనారాయణ, ప్రొఫెసర్ కామేశ్వరరావు, ప్రొఫెసర్ గోపాలకృష్ణ ,ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ డి వి ఎం చారి, ప్రొఫెసర్ పమ్మ శివాయ, న్యాయ కళాశాల పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ అచ్యుతరావు ,పాల్గొని పూర్వ విద్యార్థులతో కలిసి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ కె.వి.ఆర్ కే సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి బొడ్డు పల్లి జానయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎస్.వి నరసింహారావు, వివిధ శాఖల లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. పూర్వ విద్యార్థులు అంగరంగ వైభవంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎం వి ఎస్ ఆర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు - క్రీడలతో మానసిక ఉల్లాసం : తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 16):క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖేలో ఇండియా తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2023 లో భాగంగా నిర్వహించిన పోటీల్లో మైలార్ దేవులపల్లి కి చెందిన తరుణ్ సంక్ల 2 గోల్డ్ మెడల్స్ సాధించి విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా అతనితోపాటు కోచ్ నిఖేష్ రెడ్డిని తోకల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరంఆయన మాట్లాడుతూ...క్రీడలు మానసికోల్లాసానికి, శారీక దృఢత్వానికి దోహదపడతాయన్నారు.క్రీడాకారులకు క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు.క్రీడలతో భవిష్యత్తు ఉంటుందనివిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో గౌరవంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం,శారీరక ధృడత్వంతోపాటు స్పోర్ట్స్ కోటా కింద రెండు శాతం రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు.జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్ రెడ్డి బుచ్చిరెడ్డి , తలారి చిన్న, చందు నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ముందు

## ఆటో కార్మికుల ధర్నా



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు జేఏసి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించిన అనంతరం జేఏసీ చైర్మన్ మడువు వేణుగోపాల్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టడం వలన ఆటో కార్మికులకు ఆదాయం కరువై దుర్భరమైన జీవితాలు గడపవలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నెలకు 12 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటో కార్మికులకు ఉపాధి కొరకై సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల టాక్సీలను రద్దుచేసి ఆర్టిఏ, పోలీసుల అధికారులనుండి వేధింపులను ఆపాలని చెప్పారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆటో కార్మికుల యూనియన్ నాయకులు జంగయ్య ,రామచందర్,అశోక్,రాములు భాస్కర్, కిషన్, శ్రీనివాస్, జంగయ్య, కృష్ణ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిరసన




కందుకూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా ఆటో యూనియన్ కార్మికులు భారీ నిరసన తెలిపారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఆటోలతో శ్రీశైలంలో రహదారిపై నిరసన తెలుపుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఆటో కార్మికులు రోడ్డు పాలైన పరిస్థితి ఉందని మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. దీనికి నిరసనగా ప్యాసింజర్ ఆటోల కార్మికులకు న్యాయం చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని, ప్రతి కుటుంబానికి ఐదు లక్షల చెల్లించాలని, లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కుటుంబానికి పదివేల రూపాయలు ఉపాధి కల్పించేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రమాదవశాత్తు కానీ సహజమరణంగానే చెందితే ఆ కుటుంబాలకు 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వమే మినీ వెహికల్స్, చిన్న డిసిఎంలు, ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ ఉన్న కార్మికులకు ఉచితంగా బ్యాంకుల నుండి ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లక్షలాది ప్యాసింజర్ ఆటోల కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ , ఆటో కార్మికులు రాస్తారోకో అనంతరం ఆర్డిఓ వినతి పత్రంఅందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఉదయ్ ముదిరాజు, మహేందర్ రాజు, మహేందర్, కొమ్మగౌని యాదగిరి గౌడ్, సతీష్ గౌడ్, శేఖర్ గౌడ్, అశోక్, వెంకటేష్, పాండు, శ్రీకాంత్, ప్రదీప్, అప్సర్, బాబు, యాదయ్య, శేఖర్, నరసింహ, రవీందర్, పవన్ ,రాజకుమార్, శంకర్, హైమద్, పంతం పాండు, మహేందర్ గౌడ్, దేవేందర్ గౌడ్, నరసింహ ముదిరాజ్ ,అంజయ్య ముదిరాజ్, ఎడ్ల యాదగిరి, చిర్ర మహేందర్ పాల్గొన్నారు. ఆటో యూనియన్ కు మద్దతుగా సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి



అమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 16 : ఆమనగల్లు పట్టణానికి చెందిన కామల్ల వీరయ్య కుమారుడు ప్రకాష్ వివాహం శనివారం. పట్టణం లోనివెంకట నరసింహ గార్డెన్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వివిధ మండలాల నాయకులు కాలే మల్లయ్య. చంద్రశేఖర్ రెడ్డి . ప్రసాద్. కిరణ్. సతీష్. తదితరులు పాల్గొన్నారు

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

★ **జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి**



**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): మహిళ ,శిశు, వికలాంగులు- వయోవృద్ధుల సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా లోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మోమిన్ పెట్ విద్యార్థులకు మహిళా హక్కుల గురించి మరియు మహిళా చట్టాల గురించి పిల్లల హెల్ప్ లైన్ నెంబర్ గురించి, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ గురించి, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ మరియు వికలాంగుల హెల్ప్ లైన్ నెంబర్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... మన సమాజానికి ఆడ మగ సమానమని వారిని సంరక్షించుకునే బాధ్యత మన అందరిదని దీనికోసం మనం ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలు అనగా బేటి బచావో బేటి పడావో ఇందులో భాగంగా ఆడపిల్లల్ని మనం కాపాడుకోవాలి అలాగే వారికి సరైన విద్య వైద్యం అందించాలి దీనికోసం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్ వినియోగించు కోగలరు. పిల్లలు, మహిళలు వారికున్న హక్కుల గురించి, చట్టాల గురించి తెలుసుకోవాలని మీ గ్రామంలో పిల్లలకైనా, మహిళల కైనా, వికలాంగుల కైనా, వృద్ధులకైనా ఎటువంటి సమస్యలు ఉన్న ఈ కింది హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించగలరు. 1098, చిన్నపిల్లల హెల్ప్ లైన్ నెంబర్, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబ14567 వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్155326 వికలాంగుల హెల్ప్ లైన్ నెంబర్‌అలాగే గవర్నమెంట్ బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఆడపిల్ల పుట్టిందని బాధపడకుండా చిన్నప్పటి నుంచే ఆడపిల్ల పేరు మీద సుకన్య సమృద్ధి స్కీం ద్వారా నెలకు రూ. 250 నుంచి రూ. 1,50,000 వరకు జమ చేసినట్లయితే మెచ్యూరిటీ అనగా 21 ఇయర్స్ తర్వాత గవర్నమెంట్ వారికి ఇంట్రెస్ట్ కలుపుకొని ఇవ్వడం జరుగుతుందని మధ్య మధ్యలో ఆడపిల్లలకు18 సంవత్సరాల తర్వాత 50 శాతం వరకు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని విద్యకు అవసరమైన లోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల మీద వివక్ష ఉండటం జరుగుతుందని గర్భం నుంచే ఆడపిల్లల్ని చంపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలా ఎవరైనా చేసినట్లయితే వారికి కఠిన శిక్షలు విధించబడును. అలాగే చిన్న వయసులో ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేసినట్లయితే, చట్టరీత్యా చర్యలు తీసుకోబడును, మహిళలు శారీరక ,మానసిక లైంగిక, వేధింపులు గురైతే మీరు 181 హెల్ప్ లైన్ నెంబర్ను లేదా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రంను సంప్రదించగలరని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి ఆడ మగ వివక్ష లేకుండా పిల్లల్ని పెంచాలని చిన్నప్పటినుంచి వారిలోని నైపుణ్యాల్ని తెలుసుకొని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం కోఆర్డినేటర్. ఎస్ బలరాం, జెండర్ స్పెషలిస్ట్, వరలక్ష్మి మరియు బాబు, ఫైనాన్షియల్ లిటరసీ రాందాస్ మరియు సఖి సెంటర్ అడ్మిన్ యశోద, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బాలమణి మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక సుగంధ ద్రవ్య రైతులకు శిక్షణా

**ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి**



**సమావేశంలో మాట్లాడుతున్న డిఎఓ గోపాల్, అధికారి చక్రపాణి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): జిల్లాలో (ధనియాలు, మిరప, పసుపు, అల్లం ఇతర సుగంధ ద్రవ్యాల నాణ్యత పెరుగుదల) పై శనివారం నాడు మధ్యాహ్నం 2.00 గంటలకు వికారాబాద్ జిల్లా, పరిగి మండలం లోని నస్కల్ రైతువేదికలో ఔత్సాహిక సుగంధ ద్రవ్య రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుగంధ ద్రవ్య బోర్డ్, హైదరాబాద్ సహాయ సంచాలకులు శివకుమార్ రైతులను ఉద్దేశించి మామిడి ప్రపంచ మార్కెట్ గురించి మరియు ఇక్కడ ఎఫ్‌పిఓలను విస్తరించాలని మరియు ఎక్స్పోర్ట్ చేయడానికి ఎఫ్‌పిఓ రిజిస్ట్రేషన్ apedaలో సర్టిఫికేషన్ చేయడం ద్వారా యూరోప్, యుఎస్ మార్కెట్లో మన సుగంధ ద్రవ్య ఉత్పత్తులు అమ్ముకోవడనికి ఆస్కారం ఉందని తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి పసుపు, ధనియాలు, పుదీనా, కొత్తిమీర పొడి, వాము, చింత ఎక్స్పోర్ట్ చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అల్లం సేంద్రియ సాగు, IPM kits, తాడిపత్రిపై జనరల్/ ఇతర కులాలకు 50%, షెడ్యూల్డ్ కులాలు/ తెగలకు 75% రాయితీ ఉందని తెలిపారు.జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి, చక్రపాణి మాట్లాడుతూ... సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తి, దిగుబడి కంటే నాణ్యత ముఖ్యమని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో పండించిన సుగంధ ద్రవ్య పంటకు ఉత్పత్తులకు మన దేశంలో ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. అనంతగిరి పరిసర ప్రాంతాలలో పండించిన పసుపులో ఎక్కువ కరిక్యూలమ్ శాతం ఉండటంవల్ల ఎగుమతికి మంచి డిమాండ్ ఉన్నట్లు చెప్పారు. Antiseptic, antibacterial, anti carcinogenic లక్షణాలు పసుపులో ఉన్నాయని. Curcumin capsules USA లో మంచి మార్కెట్ ఉందని చెప్పారు. మహారాష్ట్ర లో సంగ్లి, కేరళ ప్రపంచ దేశాలకు పసుపు ఎగుమతి చేస్తున్నాయని చెప్పారు. నత్రజని కంటే భస్వరనీ ఎరువులు వాడాలని, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గారు రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కార్యక్రమంలో హాజరు అయిన మామిడి రైతులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వికారాబాద్లోని నేలలు మరియు వాతావరణం పంటల పెరుగుదలకు చాల లాభదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి కుమారి, వ్యవసాయ అధికారి ప్రభకర్ రెడ్డి, పరిగి క్లస్టర్ ఉద్యాన అధికారి వైజయంతి కళ్యాణ్, ఉద్యాన అధికారులు యు.కమల, అబ్దుల్ గఫూర్, ఎం.అర్చన, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సిబంది పాల్గొన్నారు.

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో

# మెగా కెరీర్ గైడెన్స్ అండ్ స్కాలర్‌షిప్ ఫెస్ట్

కీసర, మెజర్ న్యూస్ (డిసెంబర్ 16): పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో 2023 మెగా కెరీర్ గైడెన్స్, స్కాలర్‌షిప్ ఫెస్ట్ వైభవంగా జరిగింది. శనివారం పల్లవి స్కూల్ లో జరిగిన పేస్ట్ కార్యక్రమంకు ముఖ్యాతిథిలుగా పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమరయ్య, డైరక్టర్ సుశీల్ కుమార్ లు విచ్చేయగా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లోని 700 మందికి పైగా విద్యార్థులు 21వ శతాబ్దపు నైపుణ్యాలు, విశ్వవిద్యాలయాల అంచనాలను అందుకునేందుకు సరైన గైడెన్స్ ఈ ఫెస్ట్ ద్వారా అందుకున్నారు. దేశంలోని వివిధ మూలల నుంచి పది గౌరవప్రద మైన విశ్వవిద్యాలయాలు. విద్య ఆవశ్యకతను సూచిస్తూ మరియు అమూల్యమైన అంతర్దృష్టులను అందిస్తున్నాయి. పనిచేశాయి. ప్రిన్సిపాల్ శ్రీలత చన్నాప్రగడ మాట్లాడుతూ దూరదృష్టితో ఇంతటి ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమరయ్య, డైరెక్ట్ సుశీల్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ కొత్త యుగం విద్యార్థులను అద్భుతమైన భవిష్యత్తు దిశగా ప్రయాణించేందుకు అవసరమైన మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. ఆధునిక ప్రపంచంలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి అవసరమైన విభిన్న నైపుణ్యాలను పొందడం యొక్క ప్రాముఖ్యత ఎంతో అవసర




మన్నారు. ఈ ఫెస్ట్ కేవలం విద్యనే కాకుండా, విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అనుభవాన్ని అందించడంలో పాఠశాల యొక్క అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుక ప్రాముఖ్యాన్ని విద్యార్థులు తెలుసుకున్నారు. మెగా కెరీర్ గైడెన్స్ మరియు స్కాలర్‌షిప్ ఫెస్ట్ వందలాది మంది విద్యార్థుల విద్యా ప్రయాణానికి వెలుగునిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉద్భవించిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్కూల్ యాజమాన్యం తెలిపింది.

తాండూరులో నేడే పట్నం ఫ్యామిలీ అధ్వర్యంలో

# అయ్యప్ప స్వామి పూజ

● హజరు కానున్న పట్నం ఫ్యామిలీ



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): తాండూరు పట్టణంలోనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు ఆదివారం నాడు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఫ్యామిలీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం జరుగనుంది. ప్రతి ఏటా మాదిరిగా ఈ సరి కూడా శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమముకు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, అయన సతీమణి ఇన వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ మతి సునీత మహేందర్ రెడ్డి, వారి కుమారుడైన రినిష్ రెడ్డి లు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించిన అన్నీ సౌకర్యాలతో కూడి పూజ ఏర్పాట్లను పట్నం ఫ్యామిలీ చేశారు. ఈ పూజ కార్యక్రమంకు రావాలని ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి అందరికీ సమాచారం ఇచ్చారు.

# అయ్యప్ప మహా పడిపూజకు

# తెలంగాణ శాసనసభ స్పీకర్ రాక

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): కుల్కచర్ల మండల కేంద్రంలో ఈనెల 18న నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమా నికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, విచ్చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు తెలిపారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... ముందుగా శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకొని 12.30 నిమిషాలకు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణను

# గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

● కోఆర్డినేటర్ రాంచంద్రయ్య



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): గిరిజన మహిళలకు ఇంటి వద్దనే ఉపాధి కల్పించాలనే సంకల్పం తో సయోద్య స్వచ్ఛంద సంస్థ మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయి డరీలో ఉచితంగా శిక్షణ ను ఇవ్వడం జరుగు తుందని కోఆర్డినేటర్ రాంచంద్రయ్య తెలి పారు. శనివారం కుల్కచ ర్ల మండలం ముజాహిద్ పూర్ శివారు పోటిగడ్డ తాండలో టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాబర్డ్ నిధులతో సయోద్య అనే స్వచ్ఛంద సంస్థ మహిళలకు ఉపాధి కల్పించాలని ఇట్టి కార్యక్రమా న్ని తీసుకోవడం జరిగిందన్నారు. గిరిజన మహిళలకు ఇట్టి అవకాశం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా కుల్కచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు 18సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు వారికి ఉచితంగా శిక్షణను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): గురుస్వామి ఏనుగు రాజా శేఖర్ రెడ్డి గురుస్వామి ఆద్వర్యంలో రాంపల్లి పూలపల్లి బాలయ్య కన్వెన్షన్ హాల్‌లో వైభవంగా జరిగింది. శనివారం శ్రీ అయ్యప్ప స్వామి 18 వ మహాపడిపూజ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లోల కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- మెజార్టీనిచ్చి గెలిపించిన మాడ్గుల మండల ప్రజాప్రతినిధులు, నాయకులచే కసిరెడ్డికి ఘన సత్కారం
- కసిరెడ్డి హాయంలో కల్వకుర్తికి మంచిరోజులొచ్చాయని ప్రజాప్రతినిధులు, నాయకుల ఆనందం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలంతో పాటు వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులచే కల్వకుర్తి శాసనసభ్యులుగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థిగా బరిలో నిల్చిన కసిరెడ్డి 5410ఓట్ల మెజార్టీతో గెలుపొందడంలో ఆది నుండి కాంగ్రెస్‌కు మంచి పట్టున్న మాడ్గుల మండల ఓటర్ల పాత్ర అత్యంత కీలకం. ఈ క్రమంలో శనివారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్కపల్లి సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల బిక్కయ్య, ఏర్పుల తిరుపతయ్య, సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, ఏర్పుల శ్రీరాములు, సిరుసవాడ యాదగిరిప్రజాపతి తదితర నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా గుర్తింపుపొందుతున్నదని, కల్వకుర్తిలో అహర్నిషలు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ నిస్వార్ధపరులుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాయంలో నియోజకవర్గానికి మంచిరోజులొచ్చాయని ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యేతో కలిసి భట్టు కిషన్‌రెడ్డి దంపతుల పూజలు

కల్వకుర్తిలో కాంగ్రెస్ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ శనివారం హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఆయన సతీమణి కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డితో పాటు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి దంపతులను ఆలయ కమిటి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తెలిపారు.



# కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం

-గరుడ సేవలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోవింద స్వామి పెంజర్ల వెంకట్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని శనివారం కన్నుల పండువగా జరిపించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో పూజారులు శ్రీకాంత్, శ్రీపాద్‌ల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం స్వామివారు గరుడ సేవాలో భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందానామస్మరణతో దేవాలయం మార్మోగింది. భక్తులకు అన్నదానం కార్ర్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, పూజారులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యురాలిగా శిరీష

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యురాలుగా చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామానికి చెందిన శిరీషను నియమించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏబీవీపీ జాతీయ మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శిరీష మాట్లాడుతూ.... విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులతో కలిసి పోరాడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు ధన్యవాదములు తెలియజేశారు.

# విశ్వజనీన సిద్ధాంతాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రభోదించిన మహనీయుడు స్వామి వివేకానంద

## రాజేంద్రనగర్‌లో స్వామి వివేకానంద టాలెంట్ టెస్ట్‌శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 16):స్వామి వివేకానంద స్థాపించిన శ్రీరామకృష్ణ మిషన్ 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం రాజేంద్రనగర్ ప్రైవేట్, ప్రభుత్వ 25 పాఠశాలల్లో స్వామి వివేకానంద టాలెంట్ టెస్ట్-2023 నిర్వహించారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 25పాఠశాలలకు చెందిన 2000 మంది విద్యార్థులు హాజరయ్యారు.టెస్ట్ అనంతరం ఏర్పాటు చేసిన సభలో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్ ప్రసంగిస్తూ...విశ్వజనీన సిద్ధాంతాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రభోదించిన మహనీయుడు స్వామి వివేకానందుడని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదపడతాయన్నారు.స్వామి వివేకానంద నూర్తిని విద్యార్థులకు వరిచయం చేయాలనే ఉద్దేశంతో " రామకృష్ణ మిషన్ (సాధు సంఘ ఆవిర్భావ గాధ) అనే వుస్తకంపై ఈ టాలెంట్ టెస్ట్ ను పెట్టడం జరిగిందని వివరించారు.టెస్ట్‌కు హాజరైన వారిలో మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు.శ్రీ రామకృష్ణ సేవా నమితి వద్మశాలివురం వారి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా స్వామి వివేకానంద టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు టాలెంట్ టెస్ట్ లోఎంపిక అయిన విద్యార్థులకు 2024 జనవరి 12 స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా



బహుమతులు,క్యాష్ ప్రైస్ ప్రధానం చేయనున్నామని తెలిపారు. సహకారం అందించిన రాజేంద్రనగర్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ,విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదలు చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుకు ఏఈకి విజ్ఞప్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 16); 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని విద్యుత్ ఏ ఈ వినోద్ కు స్థానిక కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి నూతన గృహ సముదాయాలు అధికంగా పెరుగుతున్నాయని దీనితో విద్యుత్తు వినియోగము యొక్క డిమాండ్ బాగా పెరిగిందని ఇట్టి విధంగా పెరిగిన డిమాండ్తో లో వోల్టేజ్ సమస్య తమ వార్డుకు నూతన ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఇంజాపూర్ ఏఈ వినోద్ ను శనివారం వినతి పత్రాన్ని సమర్పిస్తూ కోరారు. అంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...ప్లాట్ నెంబర్ సిటీ.. ఒకటి నందు ఒక కొత్త 100 కెవి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్, ప్లాట్ నెంబర్ సిటీ.. ఒకటి అందువల్ల ట్రాన్స్ఫారం 100 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ను పెంచుట, మారుతీ నగర్ కాలనీలో 100 కే.వి సామర్థ్యం గల మరో ట్రాన్స్ఫార్మర్, మనసాని కాలనీ నందు 18 కె.వి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్, 63 కిలోమీటర్ల సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లు ను పెంచుట, వివేకానంద నగర్ కాలనీలో 100 కే.వి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్, సాయిబాబా గుడి వెనకాల ముందుగా ట్రాన్స్ఫార్మర్లను 1060 కే.వి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లను పెంచుట. అదేవిధంగా డివిజన్లో అక్కడక్కడ విద్యుత్ తీగలు వదులుగా ఉండటం వలన గాలికి ఊగి ఒకదానికి ఒకటి ఆనుకొని షార్ట్ సర్క్యూట్ అవుతుందని తెలిపారు. అలాగే ఆ ప్రాంతంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏఈ వినోద్ కుమార్ సానుకులంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

# నిర్మాణాన్ని నిలపాలంటూ కార్యదర్శికి ఫిర్యాదు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15): చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామ పంచాయతీ పెద్దగేటు ముందర ఉన్నత ఖాళీ స్థలంలో నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరుతూ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చెన్నయ్య, చంద్రయ్యతోపాటు పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పెద్దగేటు ముందర అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. నిర్మాణం చేపడితే గ్రామ పంచాయతీలోకి వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తుతాయని, గ్రామ పంచాయతీ అవసరాలకోసం వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తేలా చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టడంపై తగిన విచారణ చేసి వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసేలా చూడాలని కోరారు.

# సంప్రదాయ భారతీయ రుచులకు ఆరోగ్యకరమైన ఆవనూనె



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతీయ వంటకాలు మరియు సాంప్రదాయ పద్ధతులలో ప్రధానమైన ఆవనూనె, సాంస్కృతిక పాక ప్రకృతి దృశ్యం రెండింటిలోనూ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ బహుముఖ నూనె భారతీయ సంస్కృతిలోని వివిధ అంశాలలో మతపరమైన ఆచారాల నుండి ఔషధ అనువర్తనాల వరకు లోతుగా పాతుకుపోయింది, అదే సమయంలో సాంప్రదాయ వంటల సృష్టికి విలక్షణమైన రుచిని అందిస్తుంది. దాని బహుముఖ పాత్ర సంప్రదాయాలు, నమ్మకాలు ఆరోగ్య పరిగణనల యొక్క గొప్ప వస్త్రాన్ని ప్రతిబింబిస్తుంది.ఆవాల నూనెను ఆవాల మొక్క యొక్క గింజల నుండి తయారు చేస్తారు. ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ప్రకాశవంతమైన పసుపు పువ్వులతో, ఈ సువాసనగల మూలికను ఉత్తర భారతదేశంలో రాజస్థాన్, పంజాబ్, బీహార్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, ఒరిస్సా, తూర్పు ఉత్తరప్రదేశ్, సిక్కిం మరియు పశ్చిమ బెంగాల్లో సాగు చేస్తారు. క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ముల్లంగి మరియు రాప్సీడ్ వంటి ఇతర కూరగాయలను కలిగి ఉన్న బ్రాసికేసి కుటుంబంలోని ఒక భాగం, ఆవాలు మసాలా మరియు నూనె వనరుగా ఉపయోగించబడతాయి. ఆవాల నూనె దాని విలక్షణమైన ఘాటైన రుచిని కలిగి ఉంటుంది.జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ , ఆవాల నూనె భారతీయ సంప్రదాయాలలో లోతుగా అల్లిన సాంస్కృతిక ప్రాముఖ్యత, పాకశాస్త్ర వైవిధ్యత మరియు సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుందని అన్నారు.

# చిన్న వ్యాపారులకు వ్యాపార అవకాశాలు విస్తరణ

meesho

సోమాజిగూడ/మెజర్ న్యూస్: మీషో ఈనాడు భారతదేశంలో అసలుసిసలైన ఇ-కామర్స్ మార్కెట్ వేదిక. లక్షలాది మంది చిన్న వ్యాపారులకు వ్యాపార అవకాశాలను విస్తరిస్తున్నాది. మీషో అక్టోబర్-2023 నుంచి కేవలం రెండు నెలల కాలంలో సుమారు 25,000 మంది నాన్-జీ ఎస్ టి విక్రేతలని చేర్చుకోవటం జరిగినది. ఈ సంవత్సర ఆరంభంలో మీషో అనేక సాంకేతికతలను అంది పుచ్చుకుని అమలుచేయటం వలన, 1 అక్టోబర్ 2023 నుండి మీషో వేదిక ద్వారా విక్రయాలకు నాన్-జి.ఎస్.టి విక్రేతలకు మార్గం సుగమం అయ్యినది. జి.ఎస్. టి కౌన్సిల్ వారు రూ.40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన నాన్-జి.ఎస్.టి వ్యాపారులను ఇ-కామర్స్ వేదికలకు అనుమతించిన ప్రకటన వలన ఈ స్పందన రావటం సంభవించినది. ఈ చర్య కారణంగా లక్షలాది మంది కొత్త వ్యాపారులు తలువులు తెరచి డిజిటల్ వ్యాపార రంగంలోనికి అడుగుపెట్టే అవకాశం కలిగినది.గడచిన రెండు నెలలు కాలంలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి 20 రాష్ట్రాల మీషో లో కొత్తగా చేరిన విక్రేతలలో 40% నాన్- జి . ఏస్ .టి కావటం విశేషం.ఇంతకూ ముందు ఈ రిటైలర్లు మరియు చిన్న తయారీదారులు తమ వ్యాపారాన్ని తమ వెబ్ సైట్ తోపాటు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రాం వంటి వాటి ద్వారా నిర్వహించుకునేవారు. జి.ఎస్.టి కౌన్సిల్ ప్రవేశ పెట్టిన నూతన విధానం వలన వీరంతా మీషో వంటి ఇ-కామర్స్ వేదికలలో చేరటం జరిగినది. నుతనగా మీశోలో చేరిన ఈ చిరు వ్యాపారులు 1.3 లక్షలకు పైబడిన తమ ఉత్పత్తుల జాబితాను అందిచారు. ఈ ఉత్పత్తులలో 80% మీషోకు కొత్తవి కావటం ప్రత్యేకత. వీటిలో గృహోపకరణాలు, వంటింటి సామాగ్రి, హస్తకళా నైపుణ్యతతో తయారు చేసిన ఆభరణాలు, చీరలు, నార సంచులు వగైరా విభిన్న రకాల ఉత్పత్తులు చోటుచేసుకున్నాయి. ఈ జి.ఎస్.టి సడలింపు విభిన్నమైన మరియు స్థానిక ఉత్పత్తులను ఖాతాదారులకు సరసమైన ధలకు అందించుటకు సహకరించినది.మేఘా అగర్వాల్, సీ .ఎక్స్ ఒ. బిజినెస్, మీషో వారు మాట్లాడుతూ సుమారు 25,000 మంది నాన్- జి.ఎస్.టి వ్యాపారులను మా ఇ-కామర్స్ వేదికకు స్వాగాతించటం సంతోషంగా ఉంది అన్నారు. చేరిన ప్రతి కొత్త విక్రేత ఒక ప్రత్యేక కథ మరియు కల కలిగి ఉండటం, ఆన్ లైన్ మార్కెట్ వేదికను విభిన్నంగా మరియు సాధికారికంగా నిర్వహించాలనే మా దృష్టిని సాకారం చేస్తున్నాది అన్నారు. వచ్చే ఏడాది నాటికి 10 మిలియన్ల విక్రయదారులను డిజిటలైజ్ చేయాలనే లక్ష్యానికి కట్టుబడి, చిరు వ్యాపారుల కోసం జి.ఎస్.టి నమోదు తొలగించాలనే ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మీషో ను నూతన పంథాలో నడిపించే ప్రయత్నాలు చేస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా మదురై కి చెందిన వనితా కృష్ణమూర్తి, మీషో విక్రయదారు మధురై కూడలి ప్రాంతంలోని ఒక చిన్న వ్యాపారాన్ని మా కలలను సాకారం చేసుకునే విజయాల దిశగా సాగేందుకు మీషో సహాయ పడిందని తెలిపారు. కేవలం ఒకే నెలలో మా ప్రత్యేక ఉత్పత్తులను మీషో వేదిక ద్వారా రాష్ట్రంలోని ఖాతాదారులు అందరితో పంచుకోగాలిగాము అన్నారు. మీషో వారి సులభతరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు 0% కమీషన్ విధానాలకు ధన్యావాదాలు తెలిపారు. మా చిన్న వ్యాపారులు పెరిగేందుకు ఇది ఎంతో దోహదపడింది అన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం : కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రజిత రవి కాంత్

## అయ్యప్ప స్వామి 18 మెట్లు తయారు చేయుటకు ఒక్క మెట్టుకు రూ.1,00,000 విరాళం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యమని, మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో, ఉదయాస్తమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారని, దీక్షలో ఉన్న భక్తులకు అన్నదానం చేయడం మహాభాగ్యమని కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రజిత రవి కాంత్ అన్నారు. శనివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దీక్షదారులకు 2, 9వ డివిజన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రజిత రవి కాంత్ అన్న దానం జరిగింది. అనంతరం అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి 18 మెట్లు బంగారు, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి పంచలోహాలతో మెట్లు తయారు చేయుటకు 2, 9వ డివిజన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రజిత రవి కాంత్ ఇద్దరు కలిసి ఒక్క మెట్టుకు రూ. 1,00,000 విరాళమును శ్రీ శ్రీనివాస నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్, దాతలు, వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, నల్లాది హరి, దీక్షదారులు, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి కన్స్యూమర్ రైడ్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి పివి రవి శేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



యూసుఫ్ గూడా ప్రాంతం లో సంతోష్ నాయుడు గురుస్వామి 18 వ పడి పూజా శనివారం చంటి గురుస్వామి, తులసిరాజు గురుస్వామి, శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి, సంతోష్ గురు స్వామి, బాలకిషన్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజ కార్యక్రమానికి హాజరైన జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, నేషనల్ సెక్రెటరీ ఓ ఆర్ జి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫ్రొం పివి రవి శేఖర్ రెడ్డి పాల్గొని పూజలునిర్వహించారు. జూబ్లీహిల్స్ న్యూస్మేజర్ న్యూస్

# తుమ్మలను అభినందించిన నేతన్నలు

## -చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు

## చేనేత కార్మికుల స్థితిగతులను వివరించిన గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వంలో చేనేత, జౌళి శాఖ మంత్రిగా నియమితులైన సందర్బంగా తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి అభినందనలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు.నూతన ప్రభుత్వంలో చేనేత కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించి, తెలంగాణలో చేనేత పరిశ్రమను నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని, చేనేతకు మరియు మరనేతకు కావలసిన అత్యాధునికమైన యంత్రాంగాన్ని కల్పించి, వాటి ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ పాలనలో సుఖ సంతోషాలతో జీవించే విధంగా సాంస్కరణలు చేపట్టాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండా పద్మ, టీపీసీసీ కార్యదర్శి కుకుడాల బాలకృష్ణ, పద్మశాలి హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ మార్కెటింగ్(ఉప్పల్)చైర్మన్ గడ్డం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర జ్యువలరీ ట్రేడింగ్ అసోసియేషన్ సెక్రటరీ గంజి వేణు, గంజి వర్రప్రసాద్, వున్న దామోదర్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



కపిలవాయి లింగమూర్తి రచన నమః పంచాననాయ డాక్టర్ కె.బాల స్వామి రచన గురు బ్రహ్మ శతకం పుస్తకాల ఆవిష్కరణ రవీంద్ర భారతి లో జరిగింది.కపిలవాయి అశోక్ బాబు/డాక్టర్.కపిలవాయి లింగ మూర్తి సాహిత్య కళా పీఠం అధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది.ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## షెడ్యూల్డ్ కులాలకు చెందిన లా గ్రాడ్యుయేట్ విద్యార్థిని,విద్యార్థులకు ఆర్థిక సహాయం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃషెడ్యూల్డ్ కులానికి చెందిన లా గ్రాడ్యుయేట్ విద్యార్థిని,విద్యార్థులకు ఆర్థిక సహాయంను అందజేసేందుకుగాను తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఏస్సీ డి.డి. పి. యాదయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## సుస్థిరత రేటింగ్‌లలో మళ్లీ అగ్ర స్థానాలతో లానెక్సస్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్;

సుస్థిరత్వం పరంగా లానెక్సస్ మరోసారి మెప్పిం చింది: డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ యూరప్లో, స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ కెమికల్స్ విభాగంలో 100కి 79 స్కోర్తో మొదటి స్థానంలో నిలిచింది. డీజేఎస్ఐ వరల్డ్ లో మూడవ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా శీతోష్ణస్థితి వ్యూహం,నీళ్లు, ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్, వృత్తిపరమైన సురక్షిత విభాగాల్లో కంపెనీ బాగా స్కోర్ చేసింది. నవంబర్లో, రేటింగ్ ఏజెన్సీ వరుసగా మూడోసారి లానెక్సస్ యొక్క రేటింగ్ను ధృవీకరించింది. ఇది స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీని డైవర్సిఫైడ్ కెమికల్స్ పరిశ్రమలో అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా చేస్తుంది. సుస్థిరత్వం దిశగా విజయవంతమైన పరివర్తనకు రుజువు మేము పరిశ్రమ మరియు ప్రపంచ విలువ గొలుసుల పరివర్తనను చురుకుగా రూపొందించాల నుకుం టున్నాం. తద్వారా మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదం చేయాల నుకుం టున్నాం. డౌ జోన్స్ సస్టైనబిలిటీ సూచికలలో ర్యాంకింగ్ మంచి రేటింగ్లు మేము సరైన మార్గంలో ఉన్నామని నొక్కి చెబుతున్నాయి అని లానెక్సస్ ఏజీ మేనేజ్ మెంట్ బోర్డ్ సభ్యులు హ్యుబర్ట్ ఫింక్ అన్నారు. డౌ జోన్స్ సస్టైనబిలిటీ సూచీలు రెండూ పర్యావరణం, సామాజిక బాధ్యత, కార్పొరేట్ గవర్నెన్స్ రంగాలలో కంపెనీలను మూల్యాంకనం చేస్తాయి. పర్యావరణం, కార్మికులు, మానవ హక్కులు, నైతికత మరియు సుస్థిరమైన సేకరణ రంగాలలో కంపెనీలను ఏకవాడీస్ మూల్యాంకనం చేస్తుంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి

● సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు
● వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ డాక్టర్ : తమిళి సై సౌందర రాజన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,16):కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ విషయంలో ప్రతి ఒక్కరిలోనూ ఆనందం కనిపిస్తోందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్: తమిళ్ సై సౌందర రాజన్ అన్నారు. శనివారం మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లాలోని శామీర్పేట మండలం బొమ్మరాశి పేట గ్రామ పంచాయతి కార్యాలయము దగ్గర భారత ప్రభుత్వం చేపటిన పథకాల గురించి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్గా జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ... ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ నమస్కారాలు తెలియజేశారు. తాను ఈ రోజు ఇక్కడకు రావడం అందరినీ కలవడం ఎంతో సంతోషంగా ఉందని... మీరందరూ సంతోషంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. . ప్రస్తుతం భాతర దేశం ప్రతి రంగంలోనూ అన్ని దేశాల్లో కంటే ముందు ఉందని... ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అన్ని సెక్షన్ల ప్రజలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. ప్రస్తుతం ఎవరికైనా ఆరోగ్యం బాగా లేనట్లయితే వారికి సంబంధించి మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ఆయుష్మాన్ భారత్ ఉందని... ఈ స్కీమ్ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్యసేవలను పొందవచ్చని గవర్నర్ డాక్టర్ సౌందర రాజన్ వివరించారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుతాయని... దీనిని వినియోగించుకోవాలని రాష్ట్ర గవర్నర్ కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యపరిచేలా ఈ ప్రత్యేక బృందాలు రోజుకు రెండు, మూడు గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. అనంతరం కలెక్టర్ గౌతం అన్ని గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 50 రోజుల పాటు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ 17 రకాల సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ స్టవ్ ఇవ్వడం జరిగిందని... అనేక మంది గ్రామీణ ప్రజలకు పీఎం ఆవాస్ యోజన ద్వారా అందరికీ ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా అనేక మంది వ్యాపారులు యజమానులు అయ్యారు. ప్రధానమంత్రి రైతుబీమా ద్వారా అనేక మంది ప్రయోజనం పొందారన్నారు. ఈ విధంగా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సంకల్పం (ప్రతిజ్ఞ) చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ క్యాలెండర్, బ్రోచర్ను ఆవిష్కరించారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమము లో శాంతమను అడిషనల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధులు,అధికారుల అండదండలతో భూ కబ్జాలు

● పార్కు లు, చెరువులను వదలడం లేదు....
● ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా...అంతే..!
● పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న షెడ్లు....





బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 16); ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలిశాయి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతో రాజకీయ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయనీ పలువురు అనుకుంటున్నారు. పార్కులను, చెరువులను, రాజకీయ నాయకులు వదలడం లేదు. దీనితో అనేక ప్రాంతాలలో బడా షెడ్లు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. చెరువులు కబ్జాలకు గురి కావడమే కాక పార్కులు, ఇతర ప్రభుత్వ ఆస్తులకు, కబ్జాలకు గురి అవుతున్నాయి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఖాళీ స్థలంగా కనిపిస్తే వ్యాపారస్తులు స్థానిక లీడర్ల తో కుమ్మక్కై వ్యాపారానికి షెడ్ల వేస్తున్నారు. తాజాగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ కమాన్ సమీపంలోని అపోలో ఫార్మసీ ఎదు రుగా, ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని దర్జాగా షెడ్లు వేసుకుని సొంత వ్యాపారా లు కొనసాగిస్తున్న సంఘటనలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఇక్కడ డ్రైనేజీ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో చాలా రోజులుగా ఈ ప్రాంత వాసుల కు ప్రధాన రహదారికి వచ్చే దారి లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కొంతమం ది దళారులు రాజకీయ నాయకులు అధికారుల అండదండలతో చెరువు భూముల ను కబ్జా చేస్తూ దర్జాగా ప్రజలకు ఎదురుగా భూములను సొంతం చేసుకున్న సంఘటనలు జరుగుతున్న అటు రాజకీయ నాయకులు కానీ ఇటు అధికారులు కానీ స్పందించకపోవడం దీనితో అధికారులకు రాజకీయ నాయకులకు ఈ భూమి కబ్జాలలో సంబంధాలు ఉన్నాయి అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ పెద్ద పెద్ద షెడ్లు నిర్మాణం చేసి భూమిని బాజాప్తా కబ్జా చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. కనుక ఇకనైనా పై స్థాయి అధికారులు ఇక్కడ జరుగుతున్న కబ్జాలపై ఒక కన్ను వేసి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సూర్య కథనానికి స్పందన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్16): శుక్రవారం ప్రచారం అయిన (ప్రభుత్వ భూములలో పేదలకు వల) డబ్బు కొట్టు ప్లాట్ పట్టు, అనే సూర్య కథనానికి స్పందించిన బాలాపూర్ మండల్ రెవెన్యూ అధికారులు,ఇరిగేషన్ అధికారులు. శనివారం ఉదయం పహాడీ షరీఫ్ ఎస్ఐ భాస్కర్, బాలాపూర్ మండల్ రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు. సబితా ఇంద్రారెడ్డి కాలనీ జల్ పల్లి పెద్ద చెరువు కట్ట కింద ఉన్న 223 సర్వే నెంబర్ లో వెలసిన అక్రమ నిర్మాణాలపై సమీక్షించారు.చెరువు కట్ట కింద గల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్, పట్టా భూము లు ఎంతవరకు ఉన్నాయో అని వాటి గురించి ఆరా తీశారు. ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల పై వెలిసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవని అన్నారు. ఫిరంగినాలను కూల్చడం, వాటికి ఆనుకొని ఇల్లు కట్టుకోవడం పై మండిపడ్డారు. చెరువు కాలువలు సైతం కబ్జా చేయడం పట్ల ఆగ్రహించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.త్వరలోనే ప్రభుత్వ భూముల లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై సరైన సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకుంటా మని మండల రెవెన్యూ అధికారి మాధవి రెడ్డి పేర్కొన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ లో గల సబిత ఇంద్రారెడ్డి కాలనీ పెద్ద చెరువు కట్ట కింద గల సర్వే నెంబర్ 223 సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ప్రభుత్వ భూములో కబ్జాలు ఇష్ట రాజ్యాంగ కొనసాగుతున్నాయి.పేదల పేరు చెప్పుకొని కొంతమంది కబ్జా రాయుల్లు తమకు నచ్చిన రీతిలో కబ్జాలు చేసి పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుం టున్నారు. చెరువుల కాలువ లు సైతం కబ్జా చేసి పేదలకు 50 వేల నుండి లక్ష రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా కొనసాగిన కొన్ని ప్లాట్ల భూములలో నిరుపేదలు ఒకరినికోరు పోట్లాడి కేసుల బారిన పడిన రోజులు ఉన్నాయి.ఇదే అదునుగా భావించిన కొంతమంది రీయల్టర్లు, నాయకులు, అధికారులు కుమ్మక్కై పేదలకు ఇచ్చిన భూమిపై పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.ఇది ఇలా ఉండగా.మరికొందరు చెరువు కాలువనే కబ్జా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదని స్థానికంగా ఉన్న ప్రజలు తెలుపుతున్నారు. వారం రోజులలో సరైన సమీక్ష జరిపి చర్యలు తీసుకుంటామని బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి తెలిపారు.



# స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల నాయకులు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన చేవెళ్ల నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) ః తెలంగాణ రాష్ట్ర 3వ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శనివారం సాయంత్రం నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగి యాదయ్య, డైరెక్టర్ పాటి దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కావలి వెంకటేష్‌బాబు, దుర్గాప్రసాద్, రవీందర్‌రెడ్డి, ఎర్ర గోపాల్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయుల వేశధారణలో చిన్నారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ః కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించాలని, చిన్నతనం నుండి చదువుపట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా వారికి మంచి విషయాలు తెలుస్తాయని, సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంత ఉందో తెలుస్తుందని అన్నారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేది గురువేనని తెలిపారు. విద్యార్థులు గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులను పూజించాలని, సమాజంలో ప్రతి ఒక్కరికి గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిద పాత్రలు పోషించారు. విద్యాశాఖ మంత్రిగా ప్రసన్న, కలెక్టర్ దినేష్, జిల్లా విద్యాధికారిగా ఆకాష్, ఎంఈఓ అశోక్, ఎస్ఎంసి చైర్మన్ పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఆకాష్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తి డబ్బుల వాట విషయంలో దాడి

## అన్నపై తమ్ముడి దాడి.. వ్యక్తి మృతి




దాడి సంఘటన వివరాలను వెల్లడిస్తున్న సీఐ ఎ.రాములు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 16): ఆస్తి డబ్బుల పంపకం విషయంలో జరిగిన దాడిలో వ్యక్తి మృతి చెందాడు. కొడంగల్ సీఐ ఎ.రాములు తెలిపిన వివరాల మేరకు కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి గ్రామానికి చెందిన మాల భీమప్పకు మాల రాములు, మాల హన్మంతు ఇద్దరు కుమారులు ఉండగా తరచూ ఆస్తి డబ్బుల పంపకం విషయంలో గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో ఈ నెల 13న మధ్యాహ్న సమయంలో తల్లి లక్ష్మమ్మతో ఆస్తి డబ్బుల వాటా ఇప్పించాలని అడుగుతుండగా తమ్ముడు మాల రాములు కట్టెతో హన్మంతును బలంగా కొట్టగా అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. దాడిలో గాయపడిన హన్మంతును హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 14న ఉదయం మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుడు హన్మంతు భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు మాల రాములుపై కేసు నమోదు చేశారు. శనివారం నిందితుడు మాల రాములును అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ తెలిపారు.